ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సిఆర్డీఏ),

కమిషనర్ కార్యాలయము,
5వ ఫ్లోర్, రాయపూడి పోస్ట్,
తుళ్లూరు మండలం,
అమరావతి- 522237.

ప్రచురణార్థము
తేదీ: 11.05.2026

ఏపీ సిఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో "గ్రీవెన్స్ డే" నిర్వహణ

రాజధాని అమరావతిలోని రైతులు మరియు వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం రాయపూడిలోని APCRDA ప్రధాన కార్యాలయంలో సోమవారం "గ్రీవెన్స్ డే" నిర్వహించారు. అర్జీదారులు రిటర్నబుల్ ప్లాట్ల పునఃకేటాయింపు, ల్యాండ్ పూలింగ్ మరియు ఇతర సంబంధిత అంశాలపై తమ అర్జీలను కమిషనర్ శ్రీ వి. విజయరామరాజు, ఐఏఎస్; అడిషనల్ కమిషనర్ శ్రీ కొల్లాబత్తుల కార్తీక్, ఐఏఎస్ గారికి సమర్పించారు.

అర్జీదారుల ఫిర్యాదులను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని అధికారులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. రైతులు మరియు స్థానిక నివాసితుల సౌకర్యార్థం, APCRDA ప్రధాన కార్యాలయంలోని సిటిజన్ గ్రీవెన్స్ సెంటర్ (CGC) లో ప్రతి పని దినమున కార్యాలయ వేళల్లో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పౌరులందరూ ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని వారు కోరారు. అలాగే, ప్రతి సోమవారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు రాయపూడిలోని కార్యాలయంలో "గ్రీవెన్స్ డే" నిర్వహిస్తామని వెల్లడించారు. నేటి గ్రీవెన్స్ డేలో మొత్తం 46 ఫిర్యాదులు అందినట్లు అధికారులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీమతి పి. జయశ్రీ (డిప్యూటీ కలెక్టర్ & నోడల్ ఆఫీసర్, GRM), శ్రీ జి. పి. రామకృష్ణన్ (డిడి సర్వే), శ్రీ బి. ఎల్. చెన్నకేశవ రావు (డైరెక్టర్, ల్యాండ్స్ క్యాపిటల్ రీజియన్), శ్రీ ఎం. వెంకటేశ్వరరావు (అడిషనల్ డైరెక్టర్, లీగల్), శ్రీ ఎన్. వసంత రాయుడు (డైరెక్టర్, ల్యాండ్స్ క్యాపిటల్ సిటీ), శ్రీ బి. సురేష్ కుమార్ (డైరెక్టర్, ప్లానింగ్), శ్రీమతి వి. సునీత (డైరెక్టర్, డిపి), శ్రీ బి. మల్లికార్జున రెడ్డి (డైరెక్టర్, హెచ్ఆర్), శ్రీ జుబిన్ రాయ్ (జేడీ, ఎస్టేట్స్), శ్రీ కుశ్వంత్ (అడిషనల్ డైరెక్టర్, ఐటీ), స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీ ఎ. జి. చిన్ని కృష్ణ, శ్రీ జి. రవీందర్, శ్రీ ఎం. శేషి రెడ్డి, శ్రీమతి కె. ఎస్. భాగ్య రేఖ, శ్రీమతి పి. పద్మావతి, శ్రీ బి. సాయి శ్రీనివాస నాయక్, శ్రీ జి. వెంకటేష్, తహశీల్దార్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

కమిషనర్ కార్యాలయం,
ఏపీ సిఆర్డిఏ.

Andhra Pradesh Capital Region Development Authority (APCRDA)
Commissioner's Office, 5th Floor,
Rayapudi Post, Thullur Mandal,
Amaravati – 522237.

Press Release
Date: 11.05.2026

"Weekly Grievance Day" Conducted at APCRDA Office on Monday

APCRDA Commissioner Sri V. Vijay Rama Raju, I.A.S., and the Addl. Commissioner, APCRDA Sri Kollabathula Karthik, IAS received petitions from farmers, citizens and all stakeholders during the Grievance Day held at the APCRDA Head Office in Rayapudi on 11.05.2026. The Commissioner interacted with the petitioners and directed the concerned officials to take prompt and appropriate action for the effective resolution of the grievances.

A total of 46 grievances were received during the Weekly Grievance Day conducted on 11.05.2026 and HoDs including Ms. P. Jayasree, Deputy Collector & Nodal Officer, GRM, Sri G. P. Ramakrishnan, DD Survey, Sri B. L. Chennakesava Rao, Director, Lands Capital Region, Sri M. Venkateswara Rao, Addl. Director, Legal, Sri N. Vasantha Rayudu, Director, Lands Capital City, Sri B. Suresh Kumar, Director, Planning, Smt. V. Suneetha, Director, DP, Sri B. Mallikarjuna Reddy, Director, HR, Sri Jubin Roy, JD, Estates, Sri Kushwant, Additional Director, IT, Special Deputy Collectors Sri A. G. Chinni Krishna, Sri G. Ravinder, Sri M. Seshi Reddy, Smt. K. S. Bhagya Rekha, Smt. P. Padmavathi, Sri B. Sai Srinivasa Nayak, Sri G. Venkatesh, Tahsildars, and other officials participated in the programme.

Commissioner's Office,
APCRDA.